దేశ ప్రగతికి డబుల్ డోస్ జీఎస్టీ 2.0

- 22 నుంచి అమల్లోకి : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : దేశ ప్రగతికి, అభివృద్ధికి జీఎస్టీ 2.0 డబుల్ డోస్ వంటిదని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. 21వ శతాబ్దంలో భారతదేశ పురోగతికి మద్దతుగా తదుపరి తరం సంస్కరణలను తీసుకువచ్చామన్నారు. గురువారం జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ వ్యవస్థ సంపూర్ణ ప్రక్షాళన చర్యలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదించిన మరుసటి రోజే ప్రధాని వ్యాఖ్యలు వెలువడ్డాయి. జీఎస్టీ సంస్కరణల ద్వారా భారతదేశ చురుకైన ఆర్థిక వ్యవస్థకు ఐదు కొత్త పంచరత్నాలను జత చేసినట్లు చెప్పారు. జీఎస్టీ మరింత సులభమైందన్నారు. నవరాత్రి మొదటి రోజు నుంచి కొత్తరేట్లు అమల్లోకి వస్తాయన్నారు. సకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, మార్పులు చేపట్టకపోతే, మనం ఈనాటి అంతర్జాతీయ పరిస్థితుల్లో మన దేశానికి సరైన దిశా నిర్దేశాన్ని చేయలేమని మోడీ పేర్కొన్నారు. భారత్‌ను స్వయం స్వావలంబనగా తీర్చిదిద్దాలంటే కొత్త తరం సంస్కరణలు చేపట్టక తప్పదని, ఇవి అత్యంత కీలకమని స్వాతంత్ర్య దినోత్సవం నాడు చెప్పామని, దీపావళి, ఛాత్‌పూజలకు ముందుగానే ఈసారి డబుల్ ధమాకా అందుతుందని దేశ ప్రజలకు హామీ ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రోజువారీ అవసరమైన వస్తువులపై కూడా భారీగా పన్నులు పడేవన్నారు. సామాన్యుడికి సంతోషం కలిగేలా ఆ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పుకున్నారు.

బీహార్ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌ల ప్రభావమే

- జీఎస్టీ సంస్కరణలపై పి. చిదంబరం వ్యాఖ్య

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు స్వాగతించదగినవే. కానీ చాలా ఆలస్యంగా చేపట్టినట్లు కేంద్ర మాజీఆర్థికమంత్రి పి. చిదంబరం వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికలు, ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు చేపట్టినట్లు తెలుస్తుందని చిదంబరం అన్నారు. బుధవారం ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం పాదరక్షలు, దుస్తులపై జిఎస్‌టి రేటును 5 శాతానికి తగ్గించడానికి ఆమోదం తెలిపింది. అలాగే రెండు పన్ను రేట్లు 5 శాతం,18 శాతం శ్లాబులకే ఎక్కువ వస్తువులను తేవాలని, 12 శాతం, 28 శాతం శ్లాబులను తొలగించాలని ఈ కౌన్సిల్ ప్రతిపాదించింది. జీఎస్టీ శ్లాబులను తగ్గించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం స్వాగతించారు. కానీ ఎన్డీఏ సర్కార్ చేపట్టిన నెక్స్ట్ – జెన్ పేరిట తేబోతున్న జీఎస్టీ సంస్కరణలు చాలా ఆలస్యమయ్యాయని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం 8 సంవత్సరాలు ఆలస్యంగా ఈ సంస్కరణలు చేపట్టినట్లు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'గత ఎనిమిది సంవత్సరాల జీఎస్టీ రూపకల్పపై వ్యతిరేకిస్తున్నాము. జీఎస్టీపై మేము ఎంత అరిచి చెప్పినా.. ప్రయోజనం లేదు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ మార్పులు చేపట్టడమే ఆశ్చర్యంగా ఉంది. వృద్ధి మందగించడం? గృహవినియోగదారుల రుణం పెరగడం? వారి పొదుపు తగ్గడం? బీహార్‌లో ఎన్నికలు? ట్రంప్ టారిఫ్‌లు ఇన్నింటి నేపథ్యంలో జీఎస్టీ సంస్కరణలు తెస్తున్నట్టు అర్థమౌతుందని చిదరంబరం పేర్కొన్నారు.

TORCH BEARER

జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నీటి పారుదల శాఖ గౌరవ సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్

యువ ఇంజినీర్ అవయవదానంతో ముగ్గురికి కొత్త జీవితం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

నెల్లూరుకు చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేసిన అవయవదానంతో ముగ్గురికి కొత్త జీవితం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన (28 ఏండ్లు) జావా సాఫ్ట్‌వేర్ డెవలపర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ విషాద సమయంలోనూ ఆ యువకుని కుటుంబం అవయవదానం చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో నివసిస్తున్న ఆ యువ ఇంజినీర్ ఆగస్టు 30న ద్విచక్రవాహనం ఢీకొని తీవ్రగాయాల పాలయ్యారు. ఆయనను మొదట ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం స్టార్ ఆస్పత్రికి తరలించి...నిరంతర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించిందని వైద్యులు తెలిపారు. దీంతో సెప్టెంబర్ 2న న్యూరాలజికల్ టెస్టులు, ఈఈజీ రిపోర్టులు, రెండు అప్నియా టెస్టులు చేసి అనంతరం బ్రెయిన్‌డెత్ అయినట్టు వైద్యులు ప్రకటించారు. ఇంజినీర్ అవయవదానంతో ఆయన కాలేయం ఒకరికి, ఒక మూత్రపిండం మరొక రోగికి విజయవంతంగా అమర్చారు. రెండో మూత్రపిండాన్ని మరో ప్రయివేటు ఆస్పత్రిలోని రోగికి అందించడంతో ముగ్గురికి కొత్త జీవితం లభించింది. అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబానికి స్టార్ ఆస్పత్రి వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

120 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- నేడు హైదరాబాద్ శిల్పకళావేదికలో టీచర్స్‌డే
- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఈ ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2025కు 120 మంది టీచర్లని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు 49 మంది, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు 11 మంది, డిగ్రీ కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు 56 మంది, సాంకేతిక విద్యాశాఖలో నలుగురు అధ్యాపకులు కలిపి మొత్తం 120 ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారికి గురుపూజోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవార్డులను ప్రదానం చేస్తారు. వారిని సన్మానించడంతోపాటు రూ.10 వేల నగదు, ప్రశంసాపత్రం, శాలువా, బంగారుపూత పూసిన రజత పతకాన్ని అందజేస్తారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలతోపాటు మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే.భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు ప్రత్యేక అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు విశిష్ట అతిథిగా సీఎస్ కె రామకృష్ణారావు పాల్గొంటారు.

ప్రజాపాలన ప్రభుత్వానికి.. ఉద్యమకారులంటే భయం ఎందుకు?

సీపీఐ(ఎం), పలువురు వామపక్ష నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

RECEPTION
AIFDS
GVS

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజాపాలన ప్రభుత్వానికి ఉద్యమకారులంటే భయం ఎందుకని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నరసింహులు ప్రశ్నించారు. కామారెడ్డిలో గురువారం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు ఉదయమే కామారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీరాం, తదితర నాయకులను ఇంటి వద్దే అరెస్టు చేశారు. భిక్కనూర్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నరసింహులును పోలీసులు అరెస్టు చేసి భిక్కనూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, కొత్త నరసింహులు మాట్లాడుతూ.. ఇది ప్రజా పాలన, ప్రజాస్వామ్య పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం పర్యటన సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేవాళ్లను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నిరంతరం కమ్యూనిస్టులు ఉండా లని మాట్లాడే ముఖ్యమంత్రి అరెస్టులకు పురిగొల్పడం సరైంది కాదన్నారు. కాగా, ఎంసీపీఐ(యూ) కామారెడ్డి జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి దశరథ్ బాలరాజ్, నాయకులు వినోద్‌నూ పోలీసులు అరెస్టు చేశారు.

ఎంఆర్ఐటీటీపీసీ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

మెడికల్ రేడియాలజీ ఇమేజింగ్ అండ్ థెరపటిక్ టెక్నాలజీ ప్రొఫెషనల్ కౌన్సిల్ అధ్యక్షులుగా నిమ్స్ ఇన్ చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సిరందాస్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ కమిషన్ ఆఫ్ అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ కార్యదర్శి ఉమేశ్ బలోండా నోటిఫికేషన్ విడుదల చేశారు. శ్రీనివాసులు ఈ పదవిలో రెండేండ్లపాటు కొనసాగనున్నారు. నేషనల్ కౌన్సిల్ ఏర్పాటులోనూ శ్రీనివాసులు కీలకపాత్ర పోషించారు. శ్రీనివాసులు నియమితులు కావడం పట్ల నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నగరి, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారయణ, రేడియో డయాగ్నసిస్ విభాగాధిపతి రామ్మూర్తి అభినందనలు తెలిపారు. శ్రీనివాసులును ప్రెసిడెంట్ గా నియమించినందుకు సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. శ్రీనివాసులు ప్రస్తుతం ఈ సొసైటీకి సీఈవోగా సేవలందిస్తున్నారు.

టీడీపీ అద్భుతమైన పార్టీ అయితే కాంగ్రెస్ లో ఎందుకు చేరావు?

- బీఆర్ఎస్‌ల నేత జి.దేవీప్రసాద్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

టీడీపీ అద్భుతమైన పార్టీ అయితే కాంగ్రెస్‌లో ఎందుకు చేరావు? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేత జి.దేవీప్రసాద్ ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉండి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పుట్టిన టీడీపీ గొప్పతనం గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి వైఖరిపై కాంగ్రెస్ శ్రేణులు ఆలోచించుకోవాలని ఆయన సూచించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములా రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. సీఎం ఎక్కడ పర్యటించినా బీఆర్ఎస్ నేతలపై నిర్బంధాలు విధిస్తున్నారనీ, ఎన్ని నిర్బంధాలు పెట్టినా కాంగ్రెస్ హామీలు అమలు చేసేంతవరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. సీబీఐ విషయంలో గతంలో ఒకలాగా, ఇప్పుడొకలాగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాటమార్చారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అవినీతిని ఏజెన్సీలే తేల్చలేకపోయాయనీ, కవిత లాంటి వ్యక్తి తేలుస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ వద్దన్న సీబీఐని తెలంగాణలోకి ప్రవేశం కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గాంధీ నాయక్, బొమ్మెర రామమూర్తి పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ.రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం.Dy.CE/GS/SC/05& 06/2025/OT,
తేది:02-09-2025
PUB/1076

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున, దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పనుల నిమిత్తం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య:1, ఇ- టెండర్ నెం.05_GS_SC_25_OT, పని పేరు:లాథూర్ స్టేషన్ రోడ్డు వద్ద బైపాస్ లైన్ (2.054కిమీ)-నిర్మాణం యొక్క పనులు, విస్తర/ప్రస్తుతమున్న బ్రిడ్జీల యొక్క నిర్మాణం, బిజి ట్రాక్ యొక్క లింకింగ్ మరియు ఏర్పాటు,ఇన్‌సర్షన్ పాయింట్ల యొక్క ఏర్పాటు మరియు క్రాసింగ్, సరఫరా, ముందుకు నడిపించడం ఆర్‌బిజి బిల్డింగ్, హెచ్‌ఎల్ ప్లాట్‌ఫామ్ యొక్క నిర్మాణం, సిటిపిలు, అప్రోచ్ రోడ్డు మరియు ఇతర పనులు మరియు వికారాబాద్- పార్లి సెక్షన్ వద్ద ఉన్న లాథూర్ రోడ్డు స్టేషన్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ యొక్క ఏర్పాటు తదితర పనులను చేపట్టాల్సి ఉంటుంది.
టెండర్ అంచనా విలువ రూ.ల్లో: 14,77,28,412.48/- **ధరావత్తు (రూ.ల్లో) :** 8,88,700.00/- **పని పూర్తి చేయాల్సిన కాలపరిమితి:** 12 నెలలు, **స్టాండర్డ్ అర్హత ప్రమాణాల ద్వారా సూచించబడిన అదే పని:** ఎ1 ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని అనగా నేలపై తవ్వకాలు మరియు తదిరతమైనవి బ్రిడ్జిల యొక్క రకాలను అనుగుణంగా చేపట్టాల్సి ఉంటుంది.
బిడ్ ముగింపు తేది: 26-09-2025

క్రమ సంఖ్య:2, ఇ- టెండర్ నెం. 06_GS_SC_25_OT, పని పేరు: **ఎస్‌డబ్ల్యు-1 చర్లపల్లి:**ట్రిప్ మెయింటెనెన్స్ యొక్క ఏర్పాటు చేపట్టాల్సి ఉంటుంది/ఇన్స్‌పెక్షన్ సెంటర్ యొక్క సృష్టి మరియు ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క మెయింటెనెన్స్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉంటుంది. **ఎస్‌డబ్ల్యు-2: సనత్ నగర్:** :ట్రిప్ మెయింటెనెన్స్ యొక్క ఏర్పాటు చేపట్టాల్సి ఉంటుంది/ ఇన్స్‌పెక్షన్ సెంటర్ యొక్క సృష్టి మరియు ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క మెయింటెనెన్స్ కార్యకలాపాలను చేపట్టాల్సి ఉంటుంది.
టెండర్ అంచనా విలువ రూ.ల్లో: 17,99,84,544.91/- **ధరావత్తు (రూ.ల్లో) :** 10,49,900.00/- **పని పూర్తి చేయాల్సిన కాలపరిమితి:** 12 నెలలు, **స్టాండర్డ్ అర్హత ప్రమాణాల ద్వారా సూచించబడిన అదే పని:** బి-5 ఏదైనా స్టీల్ ఫ్యాబ్రికేషన్ మరియు ఎఫ్ఓబి యొక్క ఏర్పాటు లేదా స్టీల్/ కాంపోజిట్ గిర్డర్ బ్రిడ్జీలు లేదా ఇండస్ట్రియల్ షెడ్ లేదాపిఇఫ్ షెల్టర్ (స్టీల్) లేదా మైక్రోవేవ్/హెచ్‌టి టవర్ లేదా స్టీల్ మెంబర్ల యొక్క రీప్లేస్‌మెంట్/మరమ్మతులు వీల్ గిర్డర్ బ్రిడ్జీలు లేదా స్టీల్ స్లీపర్స్ గిర్డర్ బ్రిడ్జీలపై చేపట్టాల్సి ఉంటుంది.
బిడ్ ముగింపు తేది: 08-10-2025

1) టెండర్‌లో పాల్గొనే టెండరర్లంతా ఇ-టెండరింగ్ విధానం ద్వారా మాత్రమే తమ యొక్క టెండర్లను సమర్పించాలి మరియు భౌతికంగా సమర్పించే టెండర్లు అంగీకరించబడవు.
2) ఔత్సాహిక టెండరర్లంతా ఇఎండిని ఆన్‌లైన్ ద్వారా చెల్లింపు విధానం ద్వారా మాత్రమే సమర్పించాలి.
3) ఎలాంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దుపరిచే అధికారం రైల్వేకు ఉన్నది.
4) ఔత్సాహిక టెండరర్లంతా జిఎస్‌టిఐఎన్ ధ్రువీకరణ నెంబర్లను పొందాలని మరియు దీనితో పాటు తమ యొక్క ఆఫర్లను సమర్పించాల్సి ఉంటుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/గతి శక్తి/ సికింద్రాబాద్

టెండర్ ప్రకటన నెం.ఎం239 -బిఓఎక్స్‌ఎన్‌హెచ్‌ఎల్-16,
తేది:02-09-2025
PUB/1077

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/ ఆర్‌వైపిఎస్, దక్షిణ మధ్య రైల్వే, వ్యాగన్ వర్క్‌షాపు, గుంటుపల్లి-521241 వారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

వివరణ: బిఓఎక్స్‌ఎన్‌హెచ్‌ఎల్ వ్యాగన్ యొక్క రిహాబిలిటేషన్, వ్యాగన్స్, పనిమాణం-500 వ్యాగన్స్, 2 ఏండ్ల కాలపరిమితి కోసం వ్యాగన్ వర్క్‌షాపు, రాయనపాడు, దక్షిణ మధ్య రైల్వే వారి వద్ద చేపట్టాల్సి ఉంటుంది.
పరిమాణం: 500 వ్యాగన్స్
పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 24 నెలలు
టెండర్ విలువ: రూ.39,99,00,569.33/- (రూపాయలు ముప్పై తొమ్మిది కోట్ల తొంభై తొమ్మిది లక్షల ఐదు వందల అరవై తొమ్మిది మరియు ముప్పై మూడు పైసలు మాత్రమే)
జమ చేయాల్సిన ధరావత్తు: రూ.21,49,500/- (రూపాయలు ఇరవై ఒకటి లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే)
టెండర్ డాక్యుమెంట్ విలువ: ఉచితం
ఆఫర్ యొక్క కాలపరిమితి: ప్రారంభం తేదీ నుంచి 90 రోజులు
టెండర్ రకం: వర్క్ టెండర్ ఐఆర్‌జిసిసి-2022 ద్వారా రూపొందించబడింది
టెండరింగ్ విధానం: ఓపెన్ టెండర్-టూ పాకెట్
అలాంటి స్వభావం కలిగిన పని: వర్తిస్తుంది
జాయింట్ వెంచర్ ఫర్మ్ యొక్క అనుమతికి సంబంధించిన వివరాలు: అనుమతించబడును
ప్రైస్ మార్పులకు సంబంధించిన క్లాజ్:వర్తిస్తుంది
బిడ్ సామర్థ్యం: వర్తిస్తుంది
బిడ్ ముగింపు యొక్క తేదీ& సమయం: తేది:26-09-2025, గం.15-00
టెండర్ డాక్యుమెంట్ మరియు వివరణ అందుబాటులో ఉండే వెబ్‌సైట్: https://ireps.gov.in
సంప్రదించేందుకు తపాలా చిరునామా: చీఫ్ వర్క్‌షాపు మేనేజర్, వ్యాగన్ వర్క్‌షాపు, గుంటుపల్లి-521241

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్, వ్యాగన్ వర్క్‌షాపు, గుంటుపల్లి

టెండర్ నోటీసు నెం.Dy.CEE-GS-BZA-25-2025-26
తేది:02-09-2025 ద్వారా
(ireps.gov.in ద్వారా)
PUB/1078

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ పేర్కొన్న పనులను ఓపెన్ టెండర్/ సింగిల్ పాకెట్ ఆఫ్ టెండరింగ్ ద్వారా నిర్వహించేందుకు ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య:1, ఇ- టెండర్ నెం. BZA-GSU-Elec-25-2025-26, **తేది:01-09-2025, పని పేరు: విజయవాడ డివిజన్:** 25కెవి కన్వెన్షనల్ రకం యొక్క ఏర్పాటు-ఓహెచ్ఇ యొక్క రెగ్యులేటెడ్ ప్రతిపాదిత అదనపు లూప్ లైన్ ఆన్ డౌన్ వైపునకు మరియు ఓహెచ్ఇ మాడిఫికేషన్ పనుల్లో భాగంగా వర్తింపదగిన పనులను విజయవాడ డివిజన్ పరిధిలోని అనకాపల్లి యార్డు వద్ద చేపట్టాల్సి ఉంటుంది.
టెండర్ విలువ: రూ.2,04,24,286.10 **ధరావత్తు (రూ.):** 2,52,100/- **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 09 నెలలు **టెండర్ ఫామ్ యొక్క ధర (రూ.):** నిల్ **ముగింపు తేదీ& సమయం:** 23-09-2025, గం.15-00 వరకు

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి https://ireps.gov.inవెబ్‌సైట్ వద్ద సందర్శించి పొందగలరు.
2) ధరావత్తు యొక్క చెల్లింపు తప్పకుండా నెట్ బ్యాంక్ ద్వారా/ పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా అనగా ఆన్‌లైన్ విధానం ప్రకారం ఐఆర్‌ఇపిఎస్ (లేదా) బ్యాంక్ గ్యారంటీ ద్వారా బిడ్స్ సెక్యూరిటీ ద్వారా ఎఫ్‌ఎ & సిఓఎ/కన్‌స్ట్రక్షన్స్/ఎస్‌సి రైల్వే, సికింద్రాబాద్ ద్వారా మాన్యుయేల్‌గా పొందాల్సి ఉంటుంది.
3) టెండరర్లు వారి యొక్క ఆఫర్లను ఆన్‌లైన్ విధానంలో మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది/ టెండర్ ముగింపు కంటే పదిహేను రోజుల వరకు మాత్రమే బిడ్డింగ్ పిరియడ్ ఉంటుందని గమనించగలరు.
4) టెండరర్లు కచ్చితంగా టెండర్ సమర్పణ వరకు/ బిడ్డింగ్ పిరియడ్ ముగింపు వరకు సవరణలు ఏవైనా ఉన్నట్లయితే వాటి కోసం గమనించగలరు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే జారీ చేయబడును)

A1351
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గతి శక్తి, విజయవాడ

తదుపరి టెండరు నిబంధనలు మరియు వివరాలు మరియు టెండరు పత్రాల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr. indianrailways.gov.inను దర్శించండి.

Dr.Reddy's

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ యొక్క భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనలను తిరిగి దరఖాస్తు చేసుకొనుట కొరకు ప్రత్యేక అవకాశం

సెబీ సర్క్యులర్ నెం. SEBI/HO/MIRSD/MIRSD-POD/P/CIR/2025/97 తేది జులై-2, 2025నకు అనుగుణంగా భౌతిక వాటాల యొక్క బదిలీ అభ్యర్థనలను తిరిగి దరఖాస్తు చేసుకొనుటకు వీలుగా జులై 7, 2025 నుండి జనవరి 6, 2025 వరకు ఆరు నెలల కాల వ్యవధి కొరకు ప్రత్యేక అవకాశం తెరచి ఉంచబడుతుందని వాటాదారులందరికీ ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఈ సదుపాయం ఏప్రిల్ 01, 2019కు ముందు దరఖాస్తు చేసిన ట్రాన్స్‌ఫర్ డీడ్స్ మరియు డాక్యుమెంట్లు/ ప్రక్రియ / లేదా మరేవిధంగానైనా వ్యత్యాసాల కారణంగా తిరస్కరించబడిన తిప్పిపంపబడిన లేదా పట్టించుకోని వాటికి వర్తిస్తుంది.
ఇంతకుముందు ముగింపు తేది మార్చి 31, 2021 కన్నా ముందు ఈ అవకాశం వినియోగించకొనని ఇన్వెస్టర్లు కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఎ) మెస్సర్స్ బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 306, రైట్ వింగ్, 3వ అంతస్తు, అమృత విల్లే, యశోద హాస్పిటల్ ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్డు, హైదరాబాద్ 500082, తెలంగాణ, ఇండియా, ఫోన్:+91-40-2337 4967, ఫ్యాక్స్: +91-40-2337 0295, ఇమెయిల్ ఐడి: bsshyd@bigshareonline.comనకు అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించడం ద్వారా ఈ అవకాశాన్ని ప్రయోజనకరంగా మార్చుకొనటానికి ప్రోత్సహించడమైనది.

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ తరపున
కె.రణధీర్ సింగ్
కంపెనీ సెక్రటరీ, కంప్లయిన్స్ ఆఫీసర్ మరియు హెడ్-సిఎస్ఆర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ : 05-09-2025

డా. రెడ్డీస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 8-2-337, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900, Fax: 91 40 4900 2999
E-mail: shares@drreddys.com, Website: www.drreddys.com

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.9, చార్మినార్ జోన్.

షార్ట్ టెండర్ నోటీసు నెం : 38/EE-Div.No.9/GHMC/2025-26., తేది : 04.09.2025
నిట్ నెం.: షార్ట్ టెండర్ నోటీసు నెం : 38/EE-Div.No.9/GHMC/2025-26., తేది : 04.09.2025,

పని యొక్క వివరణ: మెయింటెనెన్స్ వర్క్స్ (12) సంఖ్యలో , అంచనా మొత్తం : రూ.78.55 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/చివరి తేది & సమయం, ప్రారంభ తేది 04.09.2025 సా.03.00 గం. స్వీకరణకు చివరి తేది & సమయం 11.09.2025 సా.03.00 గం. సంబంధిత అధికారి పేరు & చిరునామా, సెల్ నెం. శ్రీ. జి.హరికిషోర్, 9849906768

సం./- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డి.వి.9, సిఆర్‌జెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O.No.7666-PP/CL/ADVT/1/2025-26, Dt: 04-09-2025

INCON ENGINEERS LIMITED
CIN NO.: L74210TG1970PLC001319
Regd Office: B-6/3, IDA, Uppal, Hyderabad - 500039
Tel No. 040 27203943, Email ID: inconengineers@gmail.com
incon@incon.in, Website: www.incon.in

ప్రకటన

ఇందుమూలంగా **ప్రకటన** ఇవ్వడమేమనగా ఇన్‌కాన్ ఇంజినీర్స్ లిమిటెడ్ ('ది కంపెనీ') సభ్యుల యొక్క 55వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) సోమవారం, 29 సెప్టెంబర్, 2025న ఉ.10.00గం.లకు బి-6/3, ఐడిఎ, ఉప్పల్, హైదరాబాద్-500 038 చిరునామా వద్ద వాణిజ్య నిర్వహణలో భాగంగా ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడును, సభ్యుల యొక్క రిజిస్టర్ 22 సెప్టెంబర్, 2025 నుండి 29 సెప్టెంబర్, 2025 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడి ఉండును.

ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు వార్షిక రిపోర్టుతోపాటుగా 55వ ఏజిఎం యొక్క నోటీసును కంపెనీ వద్ద రిజిస్టర్‌చేయబడి ఉన్న సభ్యుల యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడీలకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడం జరిగింది. ఇతర సభ్యులందరికీ వారి రిజిస్టర్డ్ అడ్రస్‌లు అనుమతించబడిన విధానం ప్రకారం రిజిస్టర్ చేయబడినవి. భౌతిక కాపీల ద్వారా వార్షిక నివేదిక యొక్క బట్వాడా ప్రక్రియ 3 సెప్టెంబర్, 2025 తేదీన పూర్తయింది.

55వ ఏజిఎం మరియు ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.incon.in లో, స్టాక్ ఎక్స్ఛేంజీలు www.bseindia.com, www.cse-india.com, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com వద్ద అందుబాటులో ఉన్నది. దీనికి సంబంధించిన సమాచారం పొందాలంటే inconengineers@ gmail.com మెయిల్ వద్ద సందర్శించి పొందాలి.

కటాఫ్ తేదీ అనగా 22 సెప్టెంబర్, 2025 నాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల యొక్క రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్‌లో పేర్లు నమోదై ఉన్న సభ్యులు ఏజిఎం (రిమోట్ ఇ-ఓటింగ్) వేదిక కాకుండా ఇతర ప్రదేశం నుండి ఎన్ఎస్‌డిఎల్‌చే కల్పించిన ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపారాలపై ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వేయవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్ విధానం 26 సెప్టెంబర్, 2025న ఉ.9.00గం.లకు ప్రారంభమై 28 సెప్టెంబర్, 2025న సా.5-00గం.లకు ముగుస్తుంది. ఒక్కసారి ఓటు నమోదు చేసిన తర్వాత దానిని మార్చుటకు అనుమతించబడదు.

కంపెనీ యొక్క వాటాలను కల్గివున్నవారంతా మరియు నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేదీ అనగా 22 సెప్టెంబర్, 2025నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి evoting@nsdl.co.in మెయిల్‌కు లేదా ఆర్టీఏకు అభ్యర్థన పంపించి లాగిన్ ఐడీ మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును. యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందేందుకు అనుసరించాల్సిన విధానం ఏజిఎం నోటీసులో పేర్కొనబడింది మరియు ఏజిఎం నోటీసు ఎన్ఎస్‌డిఎల్ యొక్క వెబ్‌సైట్ వద్ద అందుబాటులో ఉంటుంది. అయితే ఒకవేళ సభ్యుడు ఎన్ఎస్‌డిఎల్ వద్ద రిజిస్టర్ అయినట్టయితే, ప్రస్తుతమున్న యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను ఉపయోగించవచ్చును.

For INCON ENGINEERS LTD.,
సం/-
శ్రీధర్ చౌధరి
మేనేజింగ్ డైరెక్టర్
Din.00188924

ప్రదేశం: హైదరాబాద్
తేది: 04-09-2024

తెలంగాణ ప్రభుత్వం
కమిషనర్ వారి కార్యాలయం, (ఎఫ్‌సిడిఎ)

1. కొటేషన్లను ఆహ్వానించేందుకు స్వల్పకాలిక నోటీసు

ఎస్ఎన్ఐక్యూ నెం.ఎఫ్‌సిడిఎ/ఇంజనీరింగ్/ఇఇ/కొటేషన్ల యొక్క ఆహ్వానం/2025/003, తేది:02-09-2025
దిగువ పేర్కొన్న సంతకందారు పేరొందిన సంస్థల నుంచి దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం అనగా రంగారెడ్డి జిల్లాలోని మిఖాన్‌పేట్ వద్ద ప్రతిపాదిత ఎఫ్‌సిడిఎ భవనం నిర్మాణం కోసం అవసరమైన ఐటమ్స్ యొక్క సరఫరా, చేరవేత మరియు బిగింపునకు సంబంధించి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నారు. అంతర్గత ఐటెమ్స్/ బయటి ఐటెమ్స్ అనగా ఫేసేడ్‌లు, కార్యాలయం యొక్క ఫర్నీచర్, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ , నీటి సరఫరా, ఫ్లోరింగ్, క్లాడింగ్, ల్యాండ్ స్కేపింగ్, మొక్కలను నాటడం, లైటింగ్, నీటి పారుదల, లిఫ్టు, డిజి సెట్, కమ్యూనికేషన్ సిస్టమ్, సోలార్ సిస్టమ్, ఎస్‌టిపి తదితరమైనవి. ఆసక్తి కలిగిన సంస్థలు దయచేసి ఇఇ, ఎఫ్‌సిడిఎల, నానక్‌రామ్‌గూడ కార్యాలయం వారిని కార్యాలయం వేళల్లో సంప్రదించి పూర్తి వివరాలను పొందవచ్చును. 1. కొటేషన్ల యొక్క సమర్పణ కోసం చివరి తేది: 06-09-2025, సా.గం.5-00 వరకు

2. ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం ప్రకటన

ఇఓఐ నెం.ఎఫ్‌సిడిఎ/ఇంజనీరింగ్/ఇఇ/ఇఓఐ/2025/003, **తేది:02-09-2025**
దిగువ పేర్కొన్న సంతకందారు పేరొందిన కన్సల్టెన్సీ సంస్థల నుంచి డిపిఆర్ యొక్క తయారీ కోసం ఎఫ్‌సిడిఎ భవనంలో ల్యాండ్‌స్కేపింగ్ కోసం ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తున్నారు (ఇఓఐ). దీనితో పాటుగా అంచనా విలువలు, నిర్మాణం డిజైన్లు ల్యాండ్ స్కేపింగ్ నిర్మాణం యొక్క నమూనాలు, కాలానుగుణంగా పరిశీలన మరియు ఎగ్జిక్యూషన్ ఫేజ్ వద్ద నిర్మాణం యొక్క పరిమాణం తదితర పనులను చేపట్టాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన కన్సల్టెన్సీ సంస్థలు దయచేసి వారి యొక్క ఆసక్తి వ్యక్తీకరణను వారి యొక్క క్రెడెన్షియల్స్, సంబంధిత అనుభవం కలిగిన వివరాలు, అసైన్‌మెంట్ జాబితా, సాంకేతిక సామర్థ్యాలు, మరియు సంబంధిత డాక్యుమెంట్ల యొక్క సమర్పణ కోసం మరియు దీనికి సంబంధించిన క్రైటీరియా కోసం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఇపి) జారీ చేయబడుతుంది. ఆసక్తి కలిగిన కన్సల్టెన్సీ సంస్థలు దయచేసి ప్రతిపాదన యొక్క అభ్యర్థన (ఆర్‌ఎఫ్‌పి)ని ఎఫ్‌సిడిఎ యొక్క కమిషనర్ కార్యాలయం, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్ వద్ద సమర్పించాల్సిందిగా కోరడమైనది. 1. ఆర్‌ఎఫ్‌పి దరఖాస్తు యొక్క సమర్పణ కోసం చివరి తేది, దీనితో పాటుగా రూ.2000 డిమాండ్ డ్రాఫ్ట్ ఎఫ్‌సిడిఎ కమిషనర్ వారి యొక్క పేరిట జమ చేసినది సమర్పించాల్సి ఉంటుంది (నాన్ రిఫండబుల్) :06-09-2025, సా.గం.5-00 వరకు 2. ఆర్‌ఎఫ్‌పి డాక్యుమెంట్ యొక్క సమర్పణకు చివరి తేది (టెక్నికల్ మరియు ఫైనాన్షియల్‌కు సంబంధించి) 08-09-2025, మ.గం.3-00 వరకు

సం/- అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎఫ్‌సిడిఎ
సం/- కమిషనర్, ఎఫ్‌సిడిఎ

DIPR R.O.No.7619-PP/CL/ADVT/1/2025-26, Dt: 04-09-2025

గౌరవనీయ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి వారి సమక్షంలో
విద్యుత్ నియంత్రణ్ భవన్, జి.టి.యస్ కాలనీ, కళ్యాన్‌నగర్, హైదరాబాద్ -500 045

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్)
ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్)

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యానన్మందికి తెలియజేయునది ఏమనగా ఆర్థిక సంవత్సరం 2025-26 టారీఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన ToD టారిఫ్‌లకు విద్యుత్ చట్టం, 2003 లోని 62.4 సెక్షన్ కింద కొన్ని సవరణలను ప్రతిపాదిస్తూ 2025 సంవత్సరం OP నంబర్ 21 లోని IA నంబర్ 24 మరియు OP నంబర్ 22 లోని IA నంబర్ 25 లోని బహిరంగ విచారణను మొదట నిర్ణయించబడిన **తేది:19.09.2025** నుండి **తేది:23.09.2025** మంగళవారం **ఉ.10.30**కి మార్చబడినది.

సం/-
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్
స్థలం: హైదరాబాద్
తేది: 05.09.2025

సం/-
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్
స్థలం: హనుమకొండ
తేది: 05.09.2025

DIPR.Ro No.7679-PP/CL/Advt/1/2025-26, Dt. 04.09.2025

వెలువడినవి



ఇరవయ్యవ శతాబ్దం ముగిసిపోయి ఇరవైఐదేళ్ళు కావస్తుంది. ఇప్పుడు ఎందుకు ఈ పుస్తకం అని సందేహం రావచ్చు. మానవ జాతి చరిత్రలోనే ఈ శతాబ్దం లాంటి సంచలన శతాబ్దం మరొకటి లేదు. ఇది ప్రపంచ గతిని ఎన్నో రకాలుగా ప్రభావితం చేసిన శతాబ్దం. యుద్ధాలు, విప్లవాలు, జాతీయ విమోచనోద్యమాలు, ప్రతీఘాత విప్లవాలు, ఫాసిస్టు ఉద్యమాలు, పెట్టుబడిదారీ పునరుద్ధరణలు, సంక్షోభాలు- అంతేకాదు, ముందుకు దారి చూపేవి కూడ ఈ శతాబ్దపు అనుభవాలే. అలాంటి అద్భుత శతాబ్దం ఇది. అందుచేతనే ఈ పుస్తకం. నిజానికి ఇరవయ్యవ శతాబ్దం ముగుస్తున్న సమయంలోనే ప్రొఫెసర్. ఐజాజ్ అహ్మద్ దీన్ని రచించారు. ఆయన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అగ్ర శ్రేణి మార్క్సిస్టు రచయిత. రాజకీయ పరిణామాలను ముందుచూపుతో అధ్యయనం చేయడంలో అందెవేసిన చేయి.

20వ శతాబ్దం - సంక్షిప్త రాజకీయ చరిత్ర
ప్రొ. ఐజాజ్ అహ్మద్
వెల : ₹ 90/- పేజీలు : 96

హేతువాదం
Vs
HATE వాదం
డాక్టర్ దేవరాజు మహారాజు

'హిందువులారా మేల్కొనండి!'- అని కొందరు పిలుపునిస్తుంటే నవ్వొస్తుంది. అసలైతే హిందువులను, ముస్లింలను మేల్కొలిపే పనిలేదు. ఆ మాట కొస్తే, దేశంలో ఏ మతస్థుల్నీ మేల్కొల్పాల్సిన పని లేదు. అందరూ కలిసి, 'మనం మనుషులం' అని గుర్తించుకుని, మానవత్వాన్ని మేల్కొల్పాల్సి ఉంది. ఇది ఏ ఒక్క దేశానికో కూడా పరిమితం కాదు. విశ్వవ్యాప్తంగా మానవాళి చేయాల్సిన పని అదే! ప్రపంచంలోనే తొలి భౌతికవాదులకు పుట్టినిల్లయిన మన భారతదేశం, ఈ రోజు మతద్వేషంతో ఉడికిపోతోంది. సమాజంలో మానవ వాదాన్ని, హేతువాదాన్ని పెంచాలన్న ధ్యేయంతో నిరంతరం తపిస్తూ ... తన కలం కొరడా ఝుళిపిస్తున్న నిత్య కృషీవలుడు ఈ రచయిత!

హేతువాదం - Hate వాదం
డా. దేవరాజు మహారాజు
వెల : ₹ 180/- పేజీలు : 176



భారతదేశంలోని కులవ్యవస్థ నిర్మించిన బానిసత్వాన్ని కళ్ళారా చూసి, అనుభవించి, ఎదుర్కొని పోరాడిన ఫులె విశ్లేషణలు ఎంతో విలువైనవి. ఈ దేశంలోని అశేష ప్రజానీకాన్ని బానిసత్వంలోకి నెట్టిన బ్రాహ్మణవాదపు ఆలోచన, ఆచరణ సమాజానికి ఎంత నష్టం చేసిందో విపులంగా చర్చించారు. భౌతికంగా బ్రాహ్మణేతరులను - శూద్రులను హీనంగా చూడటమే కాక, మానసికంగానూ శూద్రులు, అతి శూద్రులు తమకుతాము బలహీనులమని భావించుకునే స్థితి ఏర్పరచటంలోని విషయాలను స్పష్టంగా వివరిస్తారు ఈ పుస్తకంలో.

గులాంగిరి
జోతిరావు ఫులే
వెల : ₹80/- పేజీలు : 88

సీతారాం ఏచూరి
హిందూ రాష్ట్ర
అంటే ఏమిటి?

'హిందూ రాష్ట్ర అంటే ఏమిటి?' అనే ఈ రచన, వందేండ్ల హిందూత్వ మతతత్వ రాజకీయాలకు సైద్ధాంతిక పునాదిని సమకూర్చిన గోల్వాల్కర్ రాసిన 'మనం -మన జాతీయ నిర్వచనం'లోని విషయాలను బయటపెడుతుంది. మార్క్సిస్టు యోధుడు అమరజీవి సీతారాం ఏచూరి, ఆ చిన్న పుస్తకంలోని విషయాలను, హిందూత్వ ఆలోచనలను సవివరంగా చెప్పిన పుస్తకం ఇది. ఫాసిస్టు హిట్లర్ ఆలోచనల ఆధారంగా గోల్వాల్కర్ ఎలాంటి విశ్లేషణలు భారతీయ సమాజం పట్ల చేశాడో తెలుసుకోవచ్చు. భారత జాతీయతను నిర్వచించిన తీరు, దేశ ప్రజలు వెనుకబడి పోవటానికి కారకులుగా ముస్లింలను శత్రువులుగా ఎంచిన విద్వేష విధానం, దాని కొనసాగింపూ స్పష్టంగా తెలియపరుస్తారు.

హిందూ రాష్ట్ర అంటే ఏమిటి?
సీతారాం ఏచూరి
వెల : ₹ 30/- పేజీలు : 32

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
సెల్:9490099437, 9490099063
బ్రాంచీలు : హైదరాబాద్ - బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్
For Online Purchase : Flipkart
website : www.navatelanganabooks.com
Fb Page : navatelanganapublishinghouse

VAMSHI RUBBER LIMITED
ISO 9001:2015 COMPANY
CIN: L25100TG1993PLC016634
Regd. Office: 'VAMSHI HOUSE', Plot No. 41,
Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032, Telangana
E-Mail: info@vamshirubber.org, Website : www.vamshirubber.org

ప్రకటన
31వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారంకు సంబంధించిన సభ్యులకు ప్రకటన

ప్రియమైన సభ్యులకు,
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా **వంశీ రబ్బర్ లిమిటెడ్** యొక్క వాటాదారుల 31వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) గురువారం, 25 సెప్టెంబర్, 2025 మ.01.00 గం.లకు (ఐఎస్టీకి) వీడియో కాన్ఫరెన్సింగ్ (విసి)/ ఇతర ఆడియోవిజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. ఏజిఎం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండానే "కంపెనీల చట్టం,2013 కింద కంపెనీలు సాధారణ మరియు ప్రత్యేక తీర్మానాలను ఆమోదించడంపై స్పష్టత మరియు దాని కిందచేసిన నియమాలకు సంబంధించి తేది.ఏప్రిల్ 8, 2020నాటి జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు తేది.ఏప్రిల్ 13, 2020నాటి 17/2020 ప్రకారం, తేది.మే 5, 2020, తేది.డిసెంబర్ 10/2022 నాటి జనరల్ సర్క్యులర్ నెం.20/2020, తేది.డిసెంబర్ 28, 2022 నాటి 10/2022 మరియు తేది.సెప్టెంబర్ 25, 2023 నాటి 09/2023 ఈ విషయంలో తదుపరి సర్క్యులర్‌లను జారీ చేసింది, తాజా తేది.సెప్టెంబర్ 19, 2024 నాటి 09/2024 "వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి) లేదా ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారావార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") నిర్వహించడంపై స్పష్టత" (సమిష్టిగా "ఎంసిసర్క్యులర్లు"అని పిలుస్తారు) కు సంబంధించి వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎం నిర్వహించడానికి అనుమతించబడింది. సెబీ సర్క్యులర్లకు అనుగుణంగా, కంపెనీ యొక్కఏజిఎం వీసి/ఓఏవిఎం ద్వారా నిర్వహించ బడుతోంది. కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం ఏజిఎంకు వేదికగా పరిగణించబడుతుంది.
పైన పేర్కొన్న ఎంసిఎ సర్క్యులర్ మరియు సెబి సర్క్యులర్స్‌కు అనుగుణంగా 31వ ఏజిఎం మరియు వార్షిక నివేదికలతో పాటుగా 31 మార్చి, 2025తో ముగిసిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌ను సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా కంపెనీ వద్ద లేదారిజిస్ట్రార్ & షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ)లో అందుబాటులోఉన్న రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌కు పంపబడుతుంది. సభ్యులంతా 31వ ఏజిఎంలో వీసి/ఓఏవిఎం విధానం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చును. ఏజిఎంలో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులు మరియు రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయడం మరియు 31వ ఏజిఎం నిర్వహణ సమయంలో ఇ-ఓటింగ్‌లో ఓటు నమోదు చేసే విధానంకు సంబంధించిన వివరాలు 31వ ఏజిఎం నోటీసులో పేర్కొనబడ్డాయి. విసి/ ఒఎవిఎం విధానం ద్వారా ఓటింగ్‌లో పాల్గొనే సభ్యులంతా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 103 ప్రకారం కోరం నిమిత్తం లెక్కలోకి తీసుకోబడును. 31వ ఏజిఎం నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vamshirubber.orgలో, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగాబిఎస్ఇ వెబ్‌సైట్: www.bseindia.comలో మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.comలో కూడా అందుబాటులో ఉన్నది.
డిపాజిటరీల వద్ద ఎవరైతే తమ రిజిస్టర్డ్ ఇ-మెయిల్స్‌ను నమోదు చేసుకోలేదో వారంతా ఇ-ఓటింగ్‌లో పాల్గొని ప్రతిపాదిత తీర్మానాలపై ఓటింగ్‌నమోదు చేసేందుకు వీలుగా లాగిన్‌క్రెడెన్షియల్ పొందేందుకు ఏజిఎం నోటీసులో పొందుపర్చిన దిగువ విధంగా అనుసరించాలి.
1) భౌతిక రూపంలో వాటాలుకలిగినవాటారులు-అవసరమైన వివరాలను అనగా ఫోలియో నెంబర్, వాటాదారుడి పేరు, షేర్ సర్టిఫికేట్ స్కాన్ కాపీ (ఫ్రంట్ అండ్ బ్యాక్), పాన్ (స్వీయ ధ్రువీకరణతో పాన్ కాపీ, ఆధార్ (స్వీయ ధ్రువీకరణతో స్కాన్‌చేసిన ఆధార్ కార్డు) కాపీలను కంపెనీ/ ఆర్టీఏ ఇ-మెయిల్ ఐడీకి పంపించాలి.
2) డీమాట్ వాటాదారుల కొరకు-డీమాట్ అకౌంట్ నెంబర్ (సిడిఎస్ఎల్-16 అంకెల బెనిఫిషరీ ఐడి లేదా ఎన్ఎస్‌డిఎల్-16 అంకెల డిపిఐడి+ సిఎల్ఐడి), పేరు, క్లయింట్ మాస్టర్ లేదా కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్, పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డు కాపీ), ఆధార్ (స్వీయ ధ్రువీకరణతో ఆధార్ స్కాన్ కాపీ)లను కంపెనీ/ ఆర్టీఏ ఇ-మెయిల్ ఐడికి పంపాలి.
దయచేసి గమనించండి: ఇ-మెయిల్ ఐడీలను శాశ్వతంగా రిజిస్టర్ చేసుకోసుకోడంలో భాగంగా సభ్యులంతా తమ ఇ-మెయిల్ అడ్రస్‌లను, డిపాజిటరీతో ఎలక్ట్రానిక్ హోల్డింగ్‌లో, సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి.
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్108తో పాటు చదవదగిని కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్ 20, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ(ఎల్ఓఆర్డీ) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 44, ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ఇండియా జారీచేసినదానికి అనుగుణంగా సెక్రెటేరియట్ స్టాండర్డ్-2 మరియు ఎంసిఎ సర్క్యులర్స్, సభ్యులంతా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా (ఏజిఎంకంటే ముందుగా) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మరియు (ఏజిఎంసమయంలో) ఇ-ఓటింగ్ విధానం ద్వారా నిర్వహించేందుకు వీలుగా సిడిఎస్ఎల్ సేవలు అందుబాటులో ఉన్నాయి మరియు అన్నిరకాల తీర్మానాలపై ఓటింగ్ నమోదు చేసేందుకు వీలుగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నారు. కంపెనీ చట్టం, 2013లోని రూల్స్‌కు అనుగుణంగా దిగువ వివరాలు పేర్కొనబడినవి.
1) నోటీసులు పంపించుట పూర్తిఅయిన తేది: 02 సెప్టెంబర్, 2025
2) ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ ప్రారంభమయ్యే తేది & సమయం: సోమవారం, 22 సెప్టెంబర్, 2025న ఉ.9.00గం.లకు
3) ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ ముగింపు తేది& సమయం: బుధవారం, 24 సెప్టెంబర్, 2025న సా.5.00గంటలకు ముగిస్తుంది.
4) వార్షిక సర్వసభ్య సమావేశం కొనసాగుతున్న సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా సభ్యులు ఓటు నమోదు చేయాలి.
5) గురువారం 22 సెప్టెంబర్, 2024న సా.5.00గంటల తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు.
6) ఏజిఎం కంటే ముందుగా విసి/ఓఏవిఎం సౌకర్యం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదుచేసిన సభ్యులు ఏజిఎంలో పాల్గొనవచ్చును కానీ ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్‌లో పాల్గొంనేందుకు అవకాశం ఉండదు.
7) కటాఫ్ తేదీ 16.09.2025 నాటికి భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీలో వాటాలున్న సభ్యులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా 31వ ఏజిఎంలో పేర్కొన్న సాధారణ & ప్రత్యేక వ్యాపారాల ద్వారా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా ఓటు నమోదు చేయవచ్చు.
8) వాటాలను అర్జించిన వ్యక్తులు మరియు నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీయొక్క సభ్యుడిగా మారినా ఏజిఎంకు హాజరు కావచ్చును మరియు కంపెనీ మరియు స్టాక్ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్‌ల వద్ద లభించు ఏజిఎం నోటీసులో ఇవ్వబడిన సూచనలను అనుసరించుట ద్వారా లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
9) కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో పేర్లున్న వారు లేదా లబ్ధిదారులైన ఓనర్ల రిజిస్టర్‌లో పేర్లున్నవారు మాత్రమే ఏజిఎం సమావేశానికి హాజరుకావొచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మరియు ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటును ఉపయోగించుకోవచ్చు.
10) ఎలక్ట్రానిక్ ఓటింగ్ సూచనల కోసం, 31వ ఏజిఎంలో పేర్కొన్న వివరాలను వాటాదారులు అనుసరించిన మరియు ఎలక్ట్రానిక్ ఓటింగ్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నలు/ ఫిర్యాదుల విషయంలో వాటారుదారులు తరుచుగా అడిగిన ప్రశ్నలకు (ఎఫ్ఏక్యూ) మరియు www.evotingindia.co.in యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్స్‌ను పరిశీలించుకోవచ్చు.
ఇ-ఓటింగ్ సిస్టం నుండి ఏజిఎం మరియు ఇఓటింగ్ హాజరుకు సంబంధించిన ఏవేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో మీరు, తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభించుఇ-టింగ్ మ్యానువల్స్‌పు రిఫర్ చేసుకోవాలి లేదా helpdesk.evoting@cdslindia.com కు వ్రాతపూర్వకంగా ఇమెయిల్ వ్రాయవచ్చును.
ఎలక్ట్రానిక్ ఓటింగ్‌చే ఓటింగ్ కొరకు వసతికి సంబంధించి అన్ని సాధకబాధకల విషయంలో: శ్రీ రాకేష్ దల్వీ, మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ ఫ్లోర్, మారథాన్ ఫ్యూచరెక్స్, మాఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషిమార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి-400 013 లేదా helpdesk.evoting@cdslindia.comకు మెయిల్ చేయాలి లేదా నెం.022-23058542/43 లో సంప్రదించండి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
Vamshi Rubber Limited
సం/- (ఆర్.సురేంద్ర రెడ్డి)
మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ
DIN No: 00294240

తేది: 02-09-2025
ప్రదేశం: హైదరాబాద్